బీసీలపై రాజకీయ పార్టీలది సవతి తల్లి ప్రేమ




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

సంయమనం పాటిస్తున్నా....సహనాన్ని పరీక్షించొద్దు...




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 182 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 29 జూన్ 2025





# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

● జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్‌దే ● పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది ● కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం ● పిజెఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా మిగతావి 2లో





# శుభాంశు శుక్లాతో ప్రధాని మోడీ సంభాషణ

☛రోదసీ యాత్ర నవశకానికి నాంది అని వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణాన్ని.. భారత మానవ సహిత యాత్ర 'గగన్‌యాన్'కు తొలి అడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శుక్లా చరిత్రాత్మక యాత్ర కేవలం రోదసికే పరిమితం కాలేదని, వికసిత్ భారత్ వైపు మిగతావి 2లో

# మహా టీవీకి బిఆర్ఎస్ లీగల్ నోటీసులు



**హైదరాబాద్,జూన్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** ఫోన్ టాపింగ్ అంశంలో భారత రాష్ట్ర సమితి అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై దురుద్దేశ పూర్వకంగా ఫేక్ వార్తలు ప్రసారం చేసిన మహా టీవీకి బిఆర్ఎస్ లీగల్ మిగతావి 2లో

# నేడు పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభం

● అమిత్ షా చేతలు మీదుగా బోర్డుకు శ్రీకారం
● ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే
● నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్



**నిజామాబాద్,జూన్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** పసుపు బోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మిగతావి 2లో



# బహుముఖ్ బనారస్ ఓ మంచి పుస్తకం

- ఆవిష్కరించి అభినందించిన వెంకయ్యానాయుడు

**హైదరాబాద్,జూన్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** పోలీసు అధికారిగా ఉండి మంచి పుస్తకం రాయడం గొప్ప విషయం అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు తెలిపారు. కిల్లాడ సత్యనారాయణ రచించిన పుస్తకం 'బహుముఖ బనారస్' ను వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయోధ్య ఆలయ జ్ఞాపికను సత్యనారాయణ మిగతావి 2లో

# జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయరు..?

● నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
● 4న నిరుద్యోగుల చలో సచివాలయానికి బిఆర్ఎస్ మద్దతు
● పోస్టర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ నేత హరీష్ రావు



**హైదరాబాద్,జూన్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. హలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరియట్ సమ్మె పోస్టర్‌ని హరీష్‌రావు మిగతావి 2లో



# మహా న్యూస్‌పై దాడి హేయమైన చర్య

- దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలుగు న్యూస్ టీవీ ఛానల్ 'మహాన్యూస్' హైదరాబాద్ ప్రధాన కార్యాలయంపై దుండగులు శనివారం దాడి చేశారు. కర్రలు, రాళ్లతో ఆఫీస్ మీద దాడి చేసి బిల్డింగ్ అద్దాలు, కార్ల అద్దాలు పగుల గొట్టారు. కర్రలతో ఆఫీస్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనపై సర్వత్రా విమర్శలు మిగతావి 2లో

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

● ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు
● జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్




**గద్వాల,జూన్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనా లను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని...

మిగతావి 2లో

# పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

☛ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్
☛నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు



**హైదరాబాద్,జూన్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహా రావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. పీవీ నరసింహా రావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహు భాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపిం చడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల మిగతావి 2లో

# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

(మొదటి పేజీ తరువాయి)

పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు ఢిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతాలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# శుభాంశు శుక్లాతో ప్రధాని మోడీ సంభాషణ

(మొదటి పేజీ తరువాయి)

సాగుతున్న ప్రయాణానికి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో ప్రధాని మోదీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా 'భారత్ మాతా కీ జై' నినాదాలతో 'ఐఎస్ఎస్' మార్మోగింది. 'మిషన్‌లో భాగంగా మీరు ప్రస్తుతం భారత్‌కు చాలా దూరంగా ఉన్నప్పటికీ.. దేశవాసుల హృదయానికి దగ్గరగా ఉన్నారు. మీ రోదసి ప్రయాణం నవ శకానికి నాంది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే విద్యార్థుల సంకల్పాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుంది' అని శుభాంశును ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే శుభాంశు స్పందిస్తూ.. ఇదంతా తానొక్కడి ఘనత కాదని, యావత్ దేశం సమష్టి విజయమని చెప్పారు. 'భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంది. ఇక్కడినుంచి మొదటిసారి మన దేశాన్ని చూసినప్పుడు.. అది మ్యాప్‌లో కంటే చాలా పెద్దదిగా, గొప్పగా కనిపించింది. ఈ భూమి అంతా మన నివాసంగా, మనమంతా దాని సభ్యులుగా అనిపిస్తోంది. సరిహద్దులు, విభజన రేఖలు లేని ఏకత్వ భావన కలుగుతోంది' అని అన్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్ ద్వారా భారత్‌కు చెందిన శుభాంశు శుక్లా సహా పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ -విస్నీవ్‌స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లు అంతరిక్షంలోకి వెళ్లారు. భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయలుదేరిన వీరి వ్యోమనౌక.. గురువారం సాయంత్రం 'ఐఎస్ఎస్'కు చేరుకుంది. డాకింగ్ అనంతరం వీరంతా అందులోకి ప్రవేశించారు. ఈ మిషన్‌లో భాగంగా 14 రోజులపాటు అక్కడే గడపనున్నారు.

# మహా టీవీకి బిఆర్ఎస్ లీగల్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

నోటీసులు జారీ చేసింది. బిఆర్ఎస్ నాయకత్వంతో పాటు కెటిఆర్‌పై జర్నలిజం ముసుగులో మహాటీవీ మేనేజ్‌మెంట్ వ్యక్తిగతంగా విషం చిమ్ముతుండడంతో పార్టీ ఈ నోటీసులు ఇచ్చింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొన్ని రోజుల నుంచి తప్పుడు థంబ్ నేయిల్స్‌తో మహాటీవీ వార్తలు ప్రసారం చేస్తున్నదని, ఈ విషయంలో పలుమార్లు పార్టీ విజ్ఞప్తులు చేసినా కూడా మహా టీవీ ఎడిటోరియల్ విధానంలో మార్పు రాలేదని పార్టీ తెలిపింది. బిఆర్ఎస్ పార్టీకి, నాయకులకు చెడ్డపేరు తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా రూపొందించిన అసత్య కథనాలను ప్రసారం చేయడాన్ని మహాటీవీ ఆపలేదని, ఫేక్‌న్యూస్‌లు, అసత్య ఆరోపణలను తమ యూట్యూబ్ ఛానెల్‌తో విస్తృతంగా ప్రచారం చేయడాన్ని కొనసాగించిందని పేర్కొంది. తన యూట్యూబ్ ఛానెల్‌లో తప్పుడు థంబ్‌నెయిల్స్ పెట్టి బిఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత దూషణలు, అవమానకరమైన కథనాలను మహా టీవీ ప్రసారం చేసిందని తెలిపింది. బిఆర్ఎస్ నాయకులపై గతంలో అభ్యంతరమైన వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేతలు, చట్టవ్యతిరేక ప్రసారాలు చేసిన యూట్యూబ్ ఛానెల్స్‌కు పార్టీ నోటీసులు ఇవ్వగా, కొన్నింటిలో కోర్టులు గట్టి హెచ్చరికలు జారీ చేశాయి. మంత్రి కొండా సురేఖ వ్యవహారంలో బిఆర్ఎస్ వేసిన పరువు నష్టం దావా (రూ.100 కోట్లు)తో పాటు క్రిమినల్ డెఫమేషన్ కేసును విచారించిన కోర్టు ఆమెను మందలించిన విషయం తెలిసిందే. అంతేకాక ఎన్నికల సంఘం కూడా ఆమెకు హెచ్చరికలు జారీ చేసింది. తాజాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభుత్వంలోని కొందరు నాయకులతో చేతులు కలిపిన మహాటీవీ, బిఆర్ఎస్ పార్టీ పైన, నేతల పైన అడ్డగోలుగా దుష్ప్రచారం చేయడం పట్ల స్పందిస్తూ శనివారం లీగల్ నోటీసులు పంపినట్లు పార్టీ తెలిపింది. ఇప్పటికైనా మహాటీవీ తమ విధానాన్ని మార్చుకోకపోతే, కొండా సురేఖ కేసులో లాగే, పరువు నష్టం దావా, క్రిమినల్ డెఫమేషన్ చర్యలు తీసుకోవడాన్ని పార్టీ తప్పనిసరిగా భావిస్తోంది. వార్తా సంస్థగా మహా టీవీ బాధ్యతగా వ్యవహరించాలని, జర్నలిజాన్ని వ్యక్తిగత ఎజెండాలకు వేదికగా కాక, సమాజ ప్రయోజనాల కోసం వాడాలని భారత రాష్ట్ర సమితి విజ్ఞప్తి చేసింది.

# నేడు పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించు కున్నామని అన్నారు. 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

# జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయరు..?

(మొదటి పేజీ తరువాయి)

శనివారం తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని.. నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన ఐదు అంశాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. స్కూటీ అంటే తనకు ఇష్టమని చెప్పిన ప్రియాంకాగాంధీ, మహిళ స్టూడెంట్స్‌కి ఇస్తామన్న స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీ చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న నిరుద్యోగ భృతి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు హామీలు ఇచ్చిన ప్రియాంకాగాంధీ, అధికారం లోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు యూత్ డిక్లరేషన్ అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డిపైన ప్రియాంకాగాంధీ ఎందుకు మొట్టికాయలు వేయడం లేదని హరీష్‌రావు నిలదీశారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి, యువ కులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారని ధ్వజ మెత్తారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకూనురి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి కూడా ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులు వారి సమస్యలపై పోరాడాలని.. వారి న్యాయబద్ధమైన పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని మాటిచ్చారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల సాధనకు భారాస అండగా ఉంటుందని తెలిపారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. భారాస పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎన్నో ఆశలు పెట్టుకుందని.. కానీ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని దుయ్య బట్టారు. 'దగా క్యాలెండర్‌తో నిరుద్యోగ యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దని యువత ధర్నాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు.. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేవరకు కాంగ్రెస్ వెంట పడతాం. కమీషన్లు రావని రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానం గా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్ని÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# బహుముఖ్ బనారస్ ఓ మంచి పుస్తకం

(మొదటి పేజీ తరువాయి)

ఆయనకు అందించారు. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ..ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను సృశించిందని అన్నారు. మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది అని చెప్పారు. యువతలో మార్పు రావాలని, సామాజిక, సాంస్కృతిక పునర్ వైభవం సాధించాలని సూచించారు. హిందూ అనేది జీవన విధానం అని సంపద, జనాభా, విజ్ఞానం ఉన్న దేశం మనది అని పేర్కొన్నారు. ఇలాంటి పుస్తకాలు వికసిత భారత్ కు తోడ్పడతాయని ఆశిస్తున్నానని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు.ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు చాలా ఆనందంగా ఉందని నాయుడు అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ట్రాఫిక్ అండ్ రోడ్ సేఫ్టీ డీజీ కిల్లాడ సత్యనారాయణ రాసిన 'బహుముఖ బనారస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్పల్లలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను స్పృశించిందని చెప్పారు. కాశీ గురించి చెప్పకుండా భారత సంస్కృతి గురించి మాట్లాడలేమని తెలిపారు. పోలీసు అధికారిగా ఉండి కూడా ఇంత మంచి పుస్తకం రాయడం గొప్ప విషయమని కొనియాడారు. 'మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది. అందుకే దేశంలో నదులన్నీ స్త్రీల పేర్లే. ఈ నేల గొప్పదనం తెలిపే విధంగా నూతన విద్యావిధానం ఉండాలి. ఒక్కో నగరానికి ఒక్కో చరిత్ర ఉంది. అవన్నీ పుస్తకాలుగా రావాల్సిన ఆవశ్యకత ఉంది' అని వెంకయ్యనాయుడు అన్నారు.

# పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# మహా న్యూస్‌పై దాడి హేయమైన చర్య

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. మీడియాపై దాడి హేయమైన చర్య అని అన్నారు. మీడియాపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమర్థనీయం కాదని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. మహాన్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ (ఓజీర౹బర ఐబీపజీస ఉనీబీట) అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. పత్రికా విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమని చెప్పారు. మీడియా ప్రసారాలు, కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని తెలియజేసేందుకు చట్టపరమైన మార్గాలు ఉన్నాయని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం సహించరానిదని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వాస్తవాలను ప్రజలకి వివరిస్తున్న మహాన్యూస్‌పై దాడి చేయడం అప్రజాస్వామికమని అన్నారు. మహాన్యూస్ ఛానల్‌పై జరిగిన ఈ దాడిని ప్రజాస్వామ్యవాద వాదులు అందరూ ఖండించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఆపరేటర్

**సూర్యాపేట,జూన్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజూర్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు శనివారం దాడులు చేశారు. ఈ దాడుల్లో భూ భారతి ఆపరేటర్ ఒక రైతు నుంచి రూ.12 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన తోట రాంబాబు అనే రైతుకు 12 ఎకరాల వారసత్వంగా వచ్చే గుర్తింపు ప్రొసీడింగ్ ఆర్డర్ కాపీ ఇవ్వడానికి కంప్యూటర్, భూ భారతి డేటా ఎంట్రీ ఆపరేటర్ కర్నాటి విజేతారెడ్డి రూ.20 వేలు లంచంగా డిమాండ్ చేశాడు.ఈ ఒప్పందంలో భాగంగా బాధితుడు శనివారం రూ.12 వేలు ఇస్తుండగా నల్లగొండ ఎసిబి డిఎస్‌పి జగదీశ్ చందర్ ఆధ్వర్యంలో అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కెమికల్ పరీక్షల అనంతరం నగదును స్వాధీనం చేసుకున్నారు. అవినీతికి పాల్పడ్డ డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను అదుపులోకి తీసుకొని హైదరాబాద్‌లోని నాంపల్లి ఫస్ట్‌క్లాస్ ఎసిబి స్పెషల్ జడ్జి ఎదుట హాజరుపరచనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, విద్యాబోధనలు, వైద్య ఆరోగ్య సేవలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మహబూబాబాద్ జిల్లా, కురవి జూన్28(పి.సి.డబ్ల్యూ న్యూస్):** శనివారం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ మండలం సంద్రాలగూడెం, కురవి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ కమిటీలు ప్రభుత్వ సూచనలు ప్రకారం జిల్లాలో వేగంగా పనులను ప్రారంభించి, ఇండ్ల నిర్మాణానికి జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందన్నారు,స్వయం సహాయక బృందాలలో సభ్యులుగా ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ఇంటి నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇంటి నిర్మాణానికి కావాల్సిన అన్ని వసతులను క్షేత్రస్థాయిలో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మార్కింగ్ భూమి పూజ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారులు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తగిన సూచనలు సలహాలు అందించి ఇండ్ల నిర్మాణం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, రాష్ట్రంలోనే జిల్లాను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం లబ్ధిదారులకు సొంత ఇంటి నిర్మాణం కోసం సంబంధిత అధికారులందరూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వేసవి సెలవుల అనంతరం జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా జిల్లాలో అన్ని విద్యాసంస్థలలో అధికంగా అడ్మిషన్స్ కల్పించామని జిల్లా విద్యాశాఖ యంత్రాంగం ప్రభుత్వ సూచించిన ప్రణాళిక ప్రకారం




చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలందరికీ అత్యుత్తమ విద్య బోధనలు అందించాలని, సబ్జెక్టుల నైపుణ్యత విద్యార్థుల స్థితిగతులను పరిశీలిస్తూ క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం ఎగ్జామ్స్ నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు, నాణ్యమైన ఆహార పదార్థాలతో మధ్యాహ్న భోజనం అందించాలని, విద్యతోపాటు సాంస్కృతిక క్రీడల్లో వారికి శిక్షణ ఇవ్వాలని ఆయన సూచించారు, వసతి గృహాలలో చదువుతున్న వారికి మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం స్నాక్స్ డిన్నర్ లను అందించాలని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్ మెయింటైన్ చేయాలని పాఠశాలలు వసతి గృహాలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల మార్పు వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్,హెల్త్ సబ్ సెంటర్స్ లవారీగా ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితులను రికార్డులను మైంటైన్ చేస్తూ ఒకసారి ఉన్నచోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలను తగ్గించాలని, సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గునియా తదితర విష జ్వరాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక ఎంపిడిఓ రఘుపతి రెడ్డి, కురవి తహసిల్దార్ బి.విజయ, సంబంధిత అధికారులు ఉన్నారు.

# బీసీలపై రాజకీయ పార్టీలది సవతి తల్లి ప్రేమ

- **42% రిజర్వేషన్లను అమలు చేసే ఎన్నికలకు పోవాలి**
- **లేకుంటే జులై మొదటి వారంలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**
- **బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**హనుమకొండ, జూన్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీలు సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నాయని, జనాభా దామాషా ప్రకారం బీసీల వాటా బీసీలకు ఇచ్చేంత వరకు అవిశ్రాంత పోరాటం చేస్తామని, గల్లి నుండి ఢిల్లీ వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన హన్మకొండ ఫాతిమా నగర్ వైష్ణవి గ్రాండ్ హోటల్లో ' స్థానిక సంస్థల ఎన్నికలు - బీసీల రిజర్వేషన్ల పెంపు" అనే అంశంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. బీసీలకు 42% రిజర్వేషన్లు లేకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. నెల రోజుల్లో రిజర్వేషన్లు నిర్ణయించి ఎన్నికల సంఘానికి నివేదించాలని, హైకోర్టు ఆదేశించినా ప్రభుత్వం ఇంకా చర్యలు చేపట్టడం లేదన్నారు. బిజెపి నాయకులు గల్లీలో



ఒక మాట ఢిల్లీలో మరో మాటతో రోజుకొక మాట చెప్తూ బీసీలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ బీసీల వ్యతిరేక పార్టీ అని, కాంగ్రెస్, బిజెపిలు మాత్రమే రిజర్వేషన్లను తేల్చాలని డిమాండ్ చేశారు. 48 గంటల్లోగా సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. బిజెపికి బీసీల ఓట్లు కావాలంటే 42% రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని డైవర్ట్ చేయడానికే ఎమ్మెల్సీ కవిత బీసీ నినాదం ఎత్తుకున్నారని జాజుల శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని బీసీ రిజర్వేషన్ల అంశం ఇప్పుడు గుర్తొచ్చిందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే, బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలను బీసీలకు అప్పగించాలని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తానని మీ బాపు కేసీఆర్ తో ప్రకటింపజేయాలని. అప్పుడే బీసీలు బీఆర్ఎస్ పార్టీని నమ్ముతారన్నారు. అసలు స్థానిక సంస్థల కోటాలో 34% ఉన్న రిజర్వేషన్లను 18 శాతానికి కుదించి బీసీలకు తీరని అన్యాయం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని, అలాంటి బీఆర్ఎస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపి, బీసీలకు మద్దతిచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చామన్నారు. అలాగే బీసీలు అంటే చిన్నచూపు చూస్తున్న బిజెపి రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారంలోకి రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదింపజేసి, గవర్నర్ కు పంపిన బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద ఉందని, త్వరలో జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్పించి, 42% బీసీ బిల్లును ఆమోదింపజేయాలని, లేకుంటే తెలంగాణలో బిజెపిని మట్టి కరిపిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు డా. చిర్ర రాజు, తమ్మేలా శోభరాణి, మాదం పద్మజాదేవి, కాసగాని అశోక్ గౌడ్, డా. సంగాని మల్లేశ్వర్, వేముల మహేందర్, వల్లాల జగన్ గౌడ్, పంజాల మధు, తెల్ల కిషోర్, తెల్లా సుగుణ, బూర్గుల ప్రమోద, బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సంయమనం పాటిస్తున్నా....సహనాన్ని పరీక్షించొద్దు...

- **అక్రమార్కుల బండారం బయట పెడతా**
- **ఎవరినీ వదిలే ప్రసక్తే లేదు**
- **రసమయికి ఎమ్మెల్యే కవ్వంపల్లి హెచ్చరిక ...**

**తిమ్మాపూర్,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** గత బీఆర్ఎస్ హయాంలో అక్రమాలకు,ఆక్రమణలకు పాల్పడిన వారి భరతం పడతానని, ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం ఎల్ఎండీ కాలనీలో క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతుంటే పనీ పాట లేని రసమయి బాలకిషన్, అతని అనుచరులు అడ్డగోలుగా ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత కాలంగా పథకం ప్రకారం అసత్యపు ఆరోపణలతో దుష్ప్రచారం కొనసాగిస్తున్నారని, అప్పుడప్పుడు ఖండించినా తీరుమార్చుకోవడం లేదన్నారు. ఇంతకాలం సంయమనం పాటిస్తూ వస్తున్నానని, ఇంకా సహనాన్ని పరీక్షించొద్దని కవ్వంపల్లి పేర్కొన్నారు. ఇక నుంచి ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇప్పటికే బీఆర్ఎస్ నేతల అక్రమ కట్టడాలను, ఆక్రమణలు తొలగించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇక ముందు కూడా అలాంటి అక్రమార్కుల భరతం పడతానని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన దళిత బందులో అనేక అవకతవకలు జరిగాయని, బీఆర్ఎస్ కార్యకర్తలనే లబ్ధిదారులుగా ఎంపిక చేశారని, లంచాలు తీసుకొని యూనిట్లు



ఇప్పించిన విషయం మానకొండూర్ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని ఆయన పేర్కొన్నారు. దళిత బంధులో మూడు లక్షలు తీసుకొంటున్నారని సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఆయన ఉటంకించారు. పదేళ్లు అధికారం కట్టబెడితే ఆటపాటలతోనే కాలంగడిపిన రసమయి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించిన పాపాన పోలేదని, పేదల సంక్షేమాన్ని గాలికొదిలారని ఎద్దేవా చేశారు. పదేళ్ల కాలంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎన్ని కట్టించావో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇవ్వలేని రసమయి కూడా పేదోళ్లకు ఇళ్లు ఇస్తుంటే జీర్ణించుకోలేక ఆ పథకం అమలుపై విషం చిమ్ముతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నదని చెప్పారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునికి కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామంటే ఇంతకు మించిన పారదర్శకత ఇంకేముందని ఆయన ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా వాగడం సరికాదన్నారు. పేదల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం కావాలని, ఆ లక్ష్య సాధన కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన చెప్పారు. అమలులో ఉన్న ఉచిత బస్సు ప్రయాణాలపై బీఆర్ఎస్ వాళ్లు చెత్తవాగుడు వాగుతూ మహిళలను అవమానపరుస్తున్నారని ఆయన విమర్శించారు. ఉచిత విద్యుత్ ప్రయోజనాలను పేదలు పొందుతున్నారన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రైతులకు 2 లక్షల వరకు రుణాలను మాఫీ చేశామని, తాజా రైతు భరోసా కింద 9000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కావడం గగనమయ్యేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చెక్కుల మంజూరు వేగవంతమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 16 విడతల్లో చెక్కులు మంజూరయ్యాయని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు మానకొండూర్ నియోజకవర్గంలో 5557 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 14.98 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, సిరిగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, మాచర్ల అంజయ్య, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త రాజిరెడ్డితోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు,సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిని కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా ఇటీవల నియమితులైన తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, ఫ్యాక్టరీలు, గనులు, భూగర్భశాస్త్ర శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోమాజిగూడలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కాట శ్రీనివాస్ గౌడ్, పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి పనులు, ప్రాధాన్యతలపై మంత్రితో చర్చించారు.

## తెలంగాణ సచివాలయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సచివాలయంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలు,ఇతర అభివృద్ధి కార్యక్ర మాలపై మంత్రితో చర్చించారు. మంత్రి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## లైబ్రరీ సైన్స్‌లో పిహెచ్‌డి సాధించిన కరీంనగర్ వాసి...


**కరీంనగర్,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం సుభాష్ నగర్ కు చెందిన గుండ శ్రీకాంత్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి లైబ్రరీ సైన్స్ లో పి.హెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందారు. లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో ఆర్ కే పవన్ కుమార్ పర్యవేక్షణ లో యూటీలైజేషన్ అఫ్ లైబ్రరీ సైన్సెస్ బై ఫేకల్టీ మెంబర్స్ అండ్ రీసెర్చ్ స్కాలర్స్ ఇన్ ఉస్మానియా యూనివర్సిటీ అండ్ కాకతీయ యూనివర్సిటీ, ఏ కంపారిటివ్ స్టడీ అనే అంశం పై పరిశోధన చేసిన క్రమంలో ఉస్మానియా అధికారులు గత నెలలో డాక్టరేట్ ప్రదానం చేసినట్లు శ్రీకాంత్ తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ ట్రిపుల్ ఐటి కళాశాల లో విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తనకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సహచర విద్యార్థి న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి అభినందనలు తెలిపారు.



# ప్రభుత్వ భూములను కాపాడండి...

**- మంత్రి అడ్లూరికి విడిసి విజ్ఞప్తి...**





**జగిత్యాల జిల్లా,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** బుగ్గారం గ్రామంలో గల ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. గ్రామ నడి బొడ్డున గల ప్రభుత్వ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి భవనాలు నిర్మిస్తున్నారని వారు ఆరోపించారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి ప్రభుత్వ భూముల వివరాలు వెలికి తీసి గ్రామ భవిష్యత్ కోసం, ప్రజల సౌకర్యం కోసం కాపాడాలని వారు మంత్రిని కోరారు. విడిసి ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి రాజేందర్, పరుమాల చిలుకయ్య, సత్తయ్య,తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, మండల అభివృద్ధి కమిటి యొక్క కోర్ కమిటి వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న లతో పాటు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## సదాశివపేట నూతన సిఐ వెంకటేశంను కలసిన సిడిసి చైర్మన్ గడిలా రామిరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** సదాశివపేట నూతన పోలీస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సి ఐ వెంకటేశం ను సి డి సి చైర్మన్ గడిలా రామిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న,వెంకటాపూర్ మాజీ ఎంపీ టీసీ ఒగ్గు శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు ఖలీల్,మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల నాయకులు,సి ఐ వెంకటేశంని కలిసి శాలువాలతో, పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలిపారు. వెంకటేశం మాట్లాడుతూ పట్టణంలోని యువత మద్యం,మత్తుమందులకు, డ్రగ్స్, గంజాయి, లాంటి చట్ట వ్యతి రేక కార్యకలాపాలకు పాల్పడితే కటీనా చర్యలు తప్పవన్నారు.

# కలెక్టర్ మేడం మట్టిదందాల గురుంచి పట్టించుకొండి

**● నర్సంపేట అధికారులు చెప్పిన పట్టించుకోవడంలేదు ● నర్సంపేట బిజెపి మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్**



**నర్సంపేట, జూన్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట బిజెపి మండల అధ్యక్షులు తనుగులు అంబేద్కర్ నర్సంపేట రూరల్ లో మదన్నపేట చెరువు, దామార చెరువులో గత కొన్నినెలలుగా మట్టిదందా చేస్తున్నారు. ఎంఆర్ఓ కి, ఆర్డిఓకి చాలా సందర్భంలో పిర్యాదు చేసిన ఫలితం లేదు, డిసెంబర్ 11,2024.న మాదన్నపేట చెరువులో కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లిన క్రమంలో ఆ కారు వీళ్లు తీసిన అత్యంత లోతైన గొయ్యిలోకి దూసుకెళ్లింది ఆ కారులో ఇద్దరు ఉండగా నా ప్రాణాలకు తెగించి ఒకరి ప్రాణాన్ని కాపాడగలిగాను దయచేసి. ఈ చెరువు దగ్గరకు వచ్చి మీరు పరిశీలించి తీసిన బొందలను వెంటనే కూడిపించవలసిందిగా ప్రాధేయ పడుతున్నాను అని అన్నారు. నర్సంపేటకు చెందిన అధికారుల నిర్లక్ష్యం వల్ల నిత్యం మట్టి దందా నడుస్తుంది దయచేసి మీరు పరిశీలించి వీటిపై చర్యలు తీసుకోవాలని,కలెక్టర్ మేడం పట్టించుకోవాలని కోరుతున్నాం. అని వారు పత్రిక ప్రకటనలో తెలియజేశారు.



# కుటిల రాజకీయాలకు తెరలేపిన బిజెపి...

- మతం బూచి చూపి లబ్ధి పొందాలని బిజెపి కుట్ర పన్నుతోందని.
- పునర్విభజన ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడా జోక్యం చేసుకోలేదు.
- మొన్నటి వరకు బండి సంజయ్ ఒక్కరూపాయి తేలేదన్న నోరే ఇప్పుడు అభివృద్ధి ప్రదాత అంటోంది.
- ప్రజలకు ఎవరెందో అన్నీ తెలుసు,అన్ని విషయాలు ప్రజల ముందున్నాయి.
- రంగులు మార్చగానే ప్రజలు నమ్ముతారనుకుంటే అది మీ భ్రమ
- బిజెపి నాయకుల వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లిచ్చినట్టున్నాయి..



**కరీంనగర్,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** మతం పేరుతో కులం పేరుతో లబ్ది పొందాలని కుటిల రాజకీయాలు చేయడం బిజెపి కి వెన్నతో పెట్టిన విద్య అని నిన్నటి వరకు కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ ఒక్క రూపాయి తేలేదన్న వ్యక్తి ఈ రోజు బండి సంజయ్ అభివృద్ధి ప్రదాత అని మాట్లాడడం చూస్తే ఊసరవెల్లులు సుగ్గపడుతున్నాయని సు డా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వార్డుల పునర్విభజన ప్రక్రియలో ఎక్కడా కూడా కాంగ్రెస్ పార్టీ జోక్యం చేసుకోలేదని పచ్చ కామెర్ల వ్యాధి ఉన్నోళ్లకు లోకమంతా పచ్చగ కనిపించినట్టు గతంలో వీరి హాయంలో జరిగినట్టే ఇప్పుడు జరిగినట్టు భ్రమ పడుతున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు.అధికారులు అందరి వినతులను పరిగణనలోకి తీసుకుని ప్రక్రియ పారదర్శకంగా చేసింద్రు అని నరేందర్ రెడ్డి అన్నారు.అనవసర ఆరోపణలు చేసి లబ్ది పొందాలని చూస్తే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.ఊసరవెల్లుల మాటలు ప్రజలు నమ్ముతారనుకుంటే ఆది పొరపాటని ఎన్నికలొస్తున్నాయంటే చాలు బిజెపి కుటిల రాజకీయాలకు తెర లేపుతుందని నరేందర్ రెడ్డి విమర్శించారు.ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్,జిడి రమేష్,దన్నా సింగ్,దండి రవీందర్, ఆస్థాపురం రమేష్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,బషీర్,భారీ,సాయిరాం,రాజ్ కుమార్,షభాన,అంజయ్య తదితరులుపాల్గొన్నారు.

# 29న మాదిగల ఆత్మీయ సమ్మేళనం



**పెద్దపల్లి ,జూన్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):-** మాదిగ అఫిషియల్, అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో అన్ని మాదిగ సంఘాలని కలుపుకుని తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఏడుగురు మాదిగ ఎమ్మెల్యేలకు ఈనెల 29న కరీంనగర్ ఏఎంఆర్ ఉన్నతి కన్వెన్షన్ అల్గునూర్ లో ఘనంగా సన్మానం చేయనున్నట్లు మాదిగ సంఘాల నాయకులు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సమస్త మాదిగలు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున సన్మాన మహోత్సవానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాదిగ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఆసంపల్లి నాగరాజు, ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర భాద్యులు మామిడిపల్లి బాపయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఈర్ల సురేందర్ మాట్లాడుతూ ఇది గొప్ప నిర్ణయం అని దీనికి అన్ని సంఘాల బాధ్యులు సహకరించాలని కోరారు. మహనీయుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొంకూరు కైలాసం, అక్కపాక తిరుపతి, కల్లెపల్లి అశోక్, కుక్క శ్రవణ్, బొంకూరి శ్రీధర్, శ్రీనివాస్, నరేందర్, కుక్క అశోక్, బచ్చలి రాజయ్య, తదితరులు హాజరై ప్రసంగించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం...

- తెలంగాణ జన సమితి...
- మెట్ పల్లిలో జరిగిన ఉమ్మడి జిల్లాల సమావేశం..




**జగిత్యాల జిల్లా,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** మెట్ పల్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ జన సమితి పార్టీ పక్షాన పోటీ చేస్తామని ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్య నాయకులు తేల్చి చెప్పారు. రాష్ట్ర పరిశీలకుల పర్యవేక్షణలో శనివారం మెట్ పల్లి లోని కంతి మోహన్ రెడ్డి స్వగృహంలో గల పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల ముఖ్య నాయకులతో ఎన్నికల సన్నాహాక సమావేశం నిర్వహించారు. పార్టీ పక్షాన ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తో అలయన్స్ లో గానీ, ఒంటరిగా గానీ పోటీ చేయడానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన తో పాటు గత పదేండ్ల నిరంకుశ పాలనలో కూడా ఉద్యమ కారులుగా తెలంగాణ జన సమితి పార్టీ నేతలు, కార్యకర్తలు చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేసిన తీరును వివరించారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పోటీ చేసి తప్పకుండా గెలవబోయే స్థానాల వివరాలను రాష్ట్ర ఎన్నికల పరిశీలకులకు ఆయా జిల్లాల అధ్యక్షులు వివరించారు. ఎంపిటిసి, జడ్పీటిసి, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేయడమేనని నిర్ణయించారు. స్థానికంగా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమయస్ఫూర్తితో పోరాటం చేస్తున్న పార్టీ నేతలను, కార్యకర్తలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి పార్టీ ఎన్నికల సన్నాహక సబ్ కమిటీ నాయకులు కుంట్ల ధర్మార్జున్, గోపగాని శంకర్ రావు, కంతి మోహన్ రెడ్డి, నిజ్జన రమేష్, రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు, సర్దార్ వినోద్ కుమార్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, బొజ్జ కనకయ్య, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ ఆరేపల్లి విజయ్ కుమార్, మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు అరికెళ్ల స్రవంతి, కరీంనగర్ జిల్లా కన్వీనర్ మోర గణేష్, కరీంనగర్ జిల్లా యువజన సమితి అధ్యక్షులు కర్రే సతీష్ యాదవ్, జగిత్యాల జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, నాయకులు కాట దశరథ రెడ్డి, ఏశాల గంగారెడ్డి, కంతి రమేష్, శనిగరపు అశోక్, వన్నెల శశి కుమార్, మ్యాన సతీష్ కుమార్ పాల్గొన్నారు.




# వేగవంతంగా పేదలకు ఆర్థిక చేయూత...

**● మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...**





**మానకొండూర్,జూన్29(పీసీడబ్ల్యూ న్యూస్):** పేదలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాలు అందించే ప్రక్రియను మరింత వేగవంతం చేశామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శనివారం ఆయన మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటి వరకు 16 విడుతల్లో సీఎంఆర్ఎప్ చెక్కులు పంపిణీ చేశామని, మానకొండూర్ మండలానికి ఇప్పటి వరకు 1324 మందికి 3.45 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. కాగా, 16వ విడతలో ఇప్పుడు మండలానికి చెందిన 151 మందికి 43లక్షల 49 వేల రూపాయలు మంజూరు కాగా, చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందించినట్టు ఆయన వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వకాలంలో సీఎంఆర్ఎప్ కింద ఆర్థిక సహాయాలు మంజూరు కావడానికి చాలా కాలం పట్టేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆర్థిక సహాయాలు అందించే ప్రక్రియ వేగవంతం చేశామని ఆయన వివరించారు. ప్రజలు సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి తిరుమల్ రెడ్డి, కోండ్ర సురేశ్, బుర్ర శ్రీకాంత్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, కనకం కుమార్, ఎండీ ఇర్ఫాన్, సాయిరి దేవయ్య, గుడాల మహేందర్, మడుపు ప్రేమ్ కుమార్, బాబురావు, చిరంజీవి, బొంగోని సునిల్ గౌడ్,తాళ్లపల్లి నరేశ్, బాకారపు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలి...

**● మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...**





**మానకొండూర్,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులు విజ్ఞానశాస్త్రం పై ఆసక్తి పెంచుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్ హైస్కూల్ లో కంప్యూటర్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి సైన్స్ పట్ల మక్కువ పెంచుకుని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభిరుచిని పెంపొందించుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, తిరుమల్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బండి మల్లేశం, రామిడి తిరుపతి, బోళ్ల మురళీధర్, సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, మాతంగి సహదేవ్,కోండ్ర సురేష్, కనకం రాకేష్ , కనకం కుమార్ పాల్గొన్నారు.

# ప్రమాదంలో మరణించిన గోదావరి గెస్ట్ హౌస్ కార్మికుడు చక్రి కుటుంబానికి 40 లక్షల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలి...

**● హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో సింగరేణి యాజమాన్యం చేసుకున్న ఒప్పందం అమలు చేయాలి ● PSCWU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్...**



**రామగుండం,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** రామగుండం 1 పరిధిలోని గోదావరి గెస్ట్ హౌస్ లో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్న చక్రి అనే కాంట్రాక్ట్ కార్మికుడు నిన్న పెద్దపల్లి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ ఘటన పట్ల తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నాము. ఆ కుటుంబానికి కాంట్రాక్ట్ కార్మికులంతా అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. గెస్ట్ హౌస్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ సింగరేణి యాజమాన్యం హెచ్‌డిఎఫ్‌సి, బ్యాంకులో ఖాతాలు ఓపెన్ చేయించి ప్రతి నెల వేతనాలు ఇదే బ్యాంకు ద్వారా అమలు అయ్యేటట్టు చర్యలు తీసుకున్నది. ఈ బ్యాంకుతో ఫినివేని యాజమాన్యం ఒప్పందం కూడా చేసుకుంది. ఈ బ్యాంకులో ఖాతా ఉండి వేతనం తీసుకున్నట్లయితే కాంట్రాక్ట్ కార్మికుడు ప్రమాదంలో మరణించినట్లయితే 40 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింప చేస్తామని ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, చైర్మన్ బలరాం ప్రకటించడం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారంగా గెస్ట్ హౌస్ కార్మికుడు ప్రమాదంలో మరణించినందున 40 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ఇలాంటి షరతులు లేకుండా వర్తింపజేయాలని బ్యాంకు యాజమాన్యాన్ని సింగరేణి యాజమాన్యాన్ని కోరుతున్నాం. ఏటీఎం కార్డు ప్రతి నెల స్వైప్ చేస్తేనే ఇన్సూరెన్స్ వర్తింప చేస్తామని కొన్ని బ్యాంకులు అడ్డం పడుతున్న నేపథ్యంలో ఇలాంటి షరతులు లేకుండా కాంట్రాక్టు కార్మికుల ప్రమాదంలో మరణించినట్లయితే బ్యాంకుతో సింగరేణి యాజమాన్యం చేసుకున్న ఒప్పందం ప్రకారంగా ఇన్సూరెన్స్ ను వర్తింపజేయాలని కాంట్రాక్టు కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# వికలాంగులను సంక్షేమానికి దూరం చేస్తున్న కేంద్రం

**● సుగమ్య భరత్ అభియాన్ ప్రచారం కోసమేనా? ● RSS ఎజెండా అమలు కోసమే దివ్యంగ్జన్ పథకం ● 11ఏండ్ల బీజేపీ పాలనలో వికలాంగులకు తీవ్ర అన్యాయం ● RSS విధానాలపై దేశవ్యప్త ఉద్యమం ● NPRD రాష్ట్ర సదస్సులో జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 28 నాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 11 ఏండ్ల బీజేపీ పాలన వికలాంగులపై ప్రభావం అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ సెమినార్కు ముఖ్య అతిథిగా హాజరైన%NPRD జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్ మాట్లాడుతూ 2014 ఎన్నికల కంటే ముందు వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన మోడీ ఎందుకు అమలు చేయడం లేదన్నారు. 11ఏండ్లలో వికలాంగులలో పేదరికం, నిరుద్యోగం, ఆకలిచావులు పెరిగిపోయినాయని అన్నారు. 2020 లో విధించిన లాక్ డౌన్ వికలాంగుల జీవితాలను తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. వికలాంగుల కోసమే ఉన్నామని గొప్పలు చెబుతున్న కేంద్ర ప్రభుత్వం 11ఏండ్లలో వికలాంగులకుఏమి చేసిందో ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉన్న వికలాంగులలో సగం మందికి కూడా UDID కార్డ్స్ రాలేదని అన్నారు. పోరాటాలతో సాధించిన 2016 RPWD చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆయన ఆరోపించారు. వికలాంగుల కోసం స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులు న్యాయభద్ధమైన వివక్షత ఎదురుకోవచ్చని చట్టంలో పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వికలాంగుల కోసం అమలు అవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలకు నిధుల కోత పెడుతున్నారని అన్నారు. సుగమ్య భరత్ అభియాన్ పథకం మోడీ ప్రచారం కోసమే తప్ప వికలాంగుల కోసం కాదని అన్నారు. అమృత భరత్ రైల్వే స్టేషన్లో ఎందుకు అవరోధ రహిత వాతావరణం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 2020 నూతన విద్యా పథకం వికలాంగులను చదువులకు దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం వికలాంగులలో 65 శాతం మందికి ఉపాధి లేదని అన్నారు 2012 నుండి ఇందిరా గాంధీ నేషనల్ వికలాంగుల పెన్షన్ 300 రూపాయలే ఇస్తున్నారని ధరల పెరుగుదల సూచికి అనుగుణంగా పెన్షన్ ఎందుకు పెంచడం లేదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఇందిరా గాంధీ నేషనల్ వికలాంగుల పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు జాబ్ కార్డ్స్ ఇవ్వకుండా ప్రభుత్వం చూస్తుందని అన్నారు 2016 RPWD చట్టం, నేషనల్ ట్రస్ట్, లకు చైర్మన్లను ఎందుకు నియమించడం లేదని అన్నారు. రెహబిలిటేషన్ కౌన్సిల్ అఫ్ ఇండియా చట్టానికి చైర్మన్ నియమించకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని అన్నారు దేశవ్యాప్తంగా ఉన్న 9 నేషనల్ ఇన్స్టిట్యూట్ లను విలీనం చేయాలనే ఆలోచనను విరామించుకోవాలని డిమాండ్ చేశారు. జైల్లాలో వికలాంగులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగానే స్టాన్ స్వామి, సాయిబాబా చనిపోయారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు చేస్తున్న మోసలపై దేశ వ్యాప్త ఉద్యమం చెస్తామని హేచ్చరించారు. NPRD రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. పెన్షన్ పెంచకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2016 RPWD చట్టం ప్రకారం జిల్లా, రాష్ట్ర స్థాయిలో కో ఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ జె రాజు, యశోద, కాషాప్ప, గంగాధర్, ఉపేందర్, లింగన్న, స్వామి, అరిఫా, రాష్ట్ర కమిటీ సభ్యులు పి చందు, భుజంగారెడ్డి, రాములు, నర్సిములు, కుర్మయ్య, చంద్రమోహన్, ప్రకాష్, శశికల,రాధమ్మ, మేరీ, దుర్గ,పద్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య నిర్వహణ, అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**పరకాల,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** రానున్న వర్షాకాలం సీజన్ ను దృష్టిలో ఉంచుకొని, వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పారిశుద్ధ్య పనులపై శ్రద్ధ వహించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పురపాలక సంఘం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, రెవెన్యూ విభాగాల అధికారులతో స్మూక్ష్యంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్, స్ప్రే నిర్వాణకై త్వరత గతిన ఫాగింగ్ మిషన్లు కొనుగోలు చేయాలని, మున్సిపల్ లో మిగులు నిధులతో జెసిపి, 6 స్వచ్ఛ కార్యక్రమానికి ఆటోలు కొనుగోలు చేయాలని, అలాగే డంపింగ్ యార్డ్ నందు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, చెత్త సేకరణకు వినియోగించే వాహనాల మెయింటెన్స్ కొరకు వార్షిక పద్ధతిలో టెండర్ ప్రక్రియ నిర్వహించుటకు కౌన్సిల్ తీర్మానం తీసుకొని ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కే సుష్మ, పురపాలక సంఘం వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గాజర్ల రవి సంస్మరణ సభలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ



**పరకాల,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యులు, నార్త్ తెలంగాణ డివిజన్ కమిటీ మరియు స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కీ,,శే,,గాజర్ల రవి అలియాస్ (గణేశ్, ఉదయ్) స్వగ్రామమైన భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో శనివారం గాజర్ల రవి సంస్మరణ సభ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పాల్గొన్నారు. ముందుగా నేతలతో కలిసి గాజర్ల రవి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ సమన్వయ కమిటీ సభ్యులు నల్లెల్ల అనిల్ కుమార్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్,ఏకు రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు డివిజన్ పరిధిలోని చిన్న వాగు సమీపంలో గల స్మశాన వాటికలో చేపడుతున్న అభివృద్ధి పనులను శనివారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 49 లక్షల రూపాయల జిహెచ్ఎంసి నిధులతో ప్రహరీ గోడ,చితి మండపాలు నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డి ఈ నరేందర్,ఏ ఈ శివకుమార్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి,సీనియర్ నాయకులు వెంకటేష్, శ్రీరాములు,అశోక్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## RNI లేని పత్రికలపై వేటు...

**● PRGI కఠిన ఆదేశాలు - ఊహాజనిత వార్తలపై చర్యలు తప్పవు**

**న్యూఢిల్లీ,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) నమోదు లేకుండా నడుస్తున్న పత్రికలపై కేంద్ర ప్రభుత్వం గట్టి వేటు వేయనుంది. ఆధారాలు లేని, ఊహాజనిత వార్తలు ప్రచురిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పత్రికలపై చర్యలు తీసుకోవాలని ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (PRGI) రాష్ట్రాల సమాచార పౌర సంబంధాల శాఖలకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. TEL నెంబర్ లేకుండా, నిర్ధారణలేని కథనాలు ప్రచురిస్తే చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఇకపై RNI లేని పత్రికల వార్తలను అధికారికంగా పరిగణించకూడదని స్పష్టం చేశారు. ఎలాంటి పత్రిక భాషను ఉపయోగించాలో, ఎలా వ్యవహరించాలో స్పష్టమైన మార్గదర్శకాలను కూడా PRGI విడుదల చేసింది. ఈ చర్యల వెనుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కృష్ణా జిల్లా సీనియర్ పాత్రికేయులు ఎస్. నరహరి నాగేశ్వర ప్రసాద్ చేసిన ఫిర్యాదు కీలకంగా మారింది. సోషల్ మీడియాలో అనధికారికంగా ప్రచారం అవుతున్న PDF పత్రికలు ఫేక్ న్యూస్‌కు కేంద్రబిందువుగా మారాయని ఆయన పేర్కొన్నారు. దీనిపై లోతుగా పరిశీలించిన PRGI, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లింది. త్వరలో జిల్లావారీగా పత్రికలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని, జిల్లా పౌర సంబంధాల అధికారి (DPRO) లకు అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం. అక్రమంగా నడుస్తున్న పత్రికల జాబితాను సేకరించి రాష్ట్ర సమాచార శాఖకు అందించాలనే ఆదేశాలు, జిల్లాల (DPRO) లకు త్వరలో చేరనున్నాయి. భావప్రకటన స్వేచ్ఛను కాపాడడంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్టు కేంద్రం స్పష్టం చేసింది.

## ఘనంగా భారతరత్న మాజీ ప్రధాని పీ. వి. నరసింహారావు జయంతి వేడుకలు...

**రాజన్న సిరిసిల్ల జిల్లా,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో భారతరత్న మాజీ ప్రధాని పీ. వి. నరసింహారావు గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న గారు, మాజీ రాష్ట్ర పవర్ లూమ్స్ టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, బీఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ తోట ఆగన్న కామెంట్స్:పీవీ స్ఫూర్తిగా ప్రజా సంక్షేమం దిశగా పాలన కొనసాగించడమే వారికి మనం అర్పించే ఘన నివాళి. తెలంగాణ బిడ్డగా, పరిపాలనాదక్షుడుగా భారతదేశానికి ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించి, క్లిష్టపరిస్థితుల్లో చిక్కుకున్నపుడు దేశ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్ది, జాతి ఔన్నత్యాన్ని నిలబెట్టిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, భారతదేశ ఆణిముత్యమని కొనియాడారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారి కృషిని స్మరించుకున్నారు. బహుభాషాకోవిదుడుగా, సాహితీవేత్తగా, రాజకీయ దురంధరుడు, దేశ ఆర్థిక సంస్కరణలకు పితామహుడిగా స్వర్గీయ పీవీ నరసింహారావు గారి బహుముఖీన పాత్ర అజరామరమన్నారు. కొద్దికాలమే పనిచేసినా.. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వారు చేసిన సంస్కరణవాద పరిపాలన నేటికీ ఆదర్శనీయమని కొనియాడారు. వారి కృషికి సరియైన గౌరవం దక్కలేదనే బాధను వారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలనే తెలంగాణ ప్రజాకాంక్షను పరిగణలోకి తీసుకుని 'పీవిని తెలంగాణ ఠీవి'గా ప్రపంచానికి చాటిన ఘనత నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేస గుర్తు చేశారు. కొద్దికాలమే పనిచేసినా ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వారు చేసిన సంస్కరణవాద పరిపాలన నేటికీ ఆదర్శనీయమని కొనియాడారు. వారి కృషికి సరియైన గౌరవం దక్కలేదనే బాధను వారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలనేఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ధర్నాం లక్ష్మీనారాయణ, తంగళ్ళపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజ బింకర్ రాజన్న, సింగిల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభాల మల్లారెడ్డి, బొల్లి రామ్మోహన్ మాజీ కౌన్సిలర్లు దార్ల సందీప్,దిడ్డి రాజు, సంపత్, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,బండ నరసయ్య, చంద్రయ్య గౌడ్, రామ్మోహన్, రవి, ప్రేమ్, మహేష్, అమర్ భాస్కర్ తదితరులు.





## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయం

**- మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ యువ నాయకులు నవీన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ విజయాదుందుబి మోగిస్తుందని ఆ పార్టీ నాయకులు చిలుకూరు నవీన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న ప్రజలకు ఏ ఒక్క విషయంలో కూడా మంచి చేయడం లేదు,కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని ఆరోపించారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షే మ పథకాలను ఈ ప్రభుత్వం కొనసాగించలేకపోతుందని, ఎన్నికల సమయంలో చెప్పిన 6 గ్యారంటీలను ఇప్పటివరకు నెరవేర్చ పోవడం ఈ ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం అన్నారు. రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, రాజీవ్ యువ వికాస్, కళ్యాణ్ లక్ష్మి తులంబంగారం, ఇస్తామని ప్రజలకు మాట ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. గత బి ఆర్ ఎస్ హయాంలో రైతులు, ప్రజలు సంతోషంగా ఉన్నారని, అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం,పార్టీ కోసం పని చేసే నాయకులనే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజలు గెలిపిస్తారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు నాయకులు పనిచేస్తే బిఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. హామీలు అమలు చేయని ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని కోరారు.

## బ్రిలియంట్ స్కూల్‌లో గోరింటాకు సెలబ్రేషన్స్..



**రామడుగు, జూన్ 28(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలోని బ్రిలియంట్ మాడల్ స్కూల్ లో గోరింటాకు సెలబ్రేషన్స్ ఘనంగా జరుపుకున్నారు. ఆషాఢ మాసంలో అమ్మాయిలందరు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ. గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరంలో ఉండే వేడి తక్కువ కావడానికి ఉపయోగపడుతుందని కరస్పాండెంట్ తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ సంధ్యారాణి , కరస్పాండెంట్ తోట కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో గురువుల శ్రమ దోపిడీ...

**● అధిక పని వేళలు: ఆరోగ్యంపై దాడి... ● పని భారం: ఆరోగ్యం బలి ● శ్రమ దహనం: ఆరోగ్యం హరణం ● నిరంతర శ్రమ: నిర్వీర్యమైన ఆరోగ్యం ● పని ఒత్తిడి: ప్రాణాంతక పరిణామాలు ● ఆరోగ్యంపై అధిక పని భారం: మౌన యుద్ధం ● ప్రాథమికోన్నత పాఠశాలల సమయం 9 నుండి 4 ● ఉన్నత పాఠశాల 9నుండి 4.30 ● కళాశాల 9.30 నుండి4 ● ఇవి ప్రభుత్వ విద్యాసంస్థల పని వేళలు ● ప్రైవేట్ పాఠశాలలు 8.15 నుండి 5... ● ఉన్నత పాఠశాలలు 8.15 నుండి 5.30... ● కళాశాలలో 8 నుండి 5.30... ● విజయ్ కుమార్ నారమళ్ళ, గురుదక్షిణ అధ్యక్షులు...**

**మంచిర్యాల,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో నెలకొన్న అసమానతలు, ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల మధ్య ఉన్న పనివేళల వ్యత్యాసం, వేతనాల్లో భేదం, మరియు గురువుల శ్రమ దోపిడీ తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో గురువుల పనివేళలు ఉదయం 9 నుండి సాయంత్రం 4 లేదా 4:30 వరకు ఉండగా, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఇవి ఉదయం 8:15 నుండి సాయంత్రం 5 లేదా 5:30 వరకు కొనసాగుతున్నాయి. ఇది సుమారు 2 నుండి 3 గంటల అదనపు పనిభారం. **అదనపు పనిభారం, వేధింపులు:**ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు కేవలం పనివేళలతో సరిపెట్టకుండా, తరచుగా తరగతి సమయాలు పూర్తయ్యాక సమావేశాలు నిర్వహించడం, సెలవు దినాల్లో కూడా గురువులను పిలిపించడం వంటివి చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా గురువులు విద్యార్థులు లేని సమయంలో ఇలా పిలవబడటం వల్ల ఇబ్బందులు పడుతున్నారని గురుదక్షిణ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మాభిమానం చంపుకుని పనిచేయలేక కొందరు గురువులు ఉద్యోగాలు మానేస్తున్నారని ఆమె తెలిపారు. **విద్యార్థులపై ప్రభావం:**ఈ అధిక పనివేళలు కేవలం గురువులకే కాకుండా, విద్యార్థులపైనా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పంజరంలో చిలుకలను బంధించినట్లుగా విద్యార్థులను పాఠశాలల్లో ఎక్కువ సమయం ఉంచడం వల్ల వారు మొండిగా తయారై గురువులు, తల్లిదండ్రులపై ఎదురు తిరుగుతున్నారు. వారికి ఆడుకోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి తగిన సమయం లభించడం లేదు. ఇది వారి జీవితాలు దారితప్పడానికి ఒక కారణం అవుతోందని గురుదక్షిణ అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ల పేర్కొన్నారు. **ఐక్యత లేమి, ప్రభుత్వ నిరాసక్తత:**ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు గురువులను ఇష్టానుసారంగా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నా, దీనిపై చర్యలు తీసుకునేవారు కరువయ్యారు. ప్రభుత్వ యంత్రాంగం, విద్యాధికారులు ఈ సమస్యలపై దృష్టి సారించడం లేదు. రాజ్యపాలన వంటి వార్తా పత్రికలు వరుస కథనాలు రాస్తున్నప్పటికీ, అధికారుల్లో చలనం లేదు. దీనికి ఒక కారణం గురువుల మధ్య ఐక్యత లేకపోవడం అని కూడా చెప్పవచ్చు. ఏదైనా గురువు ప్రశ్నిస్తే, వారిని ఉద్యోగం నుండి తొలగించడానికి యాజమాన్యాలు వెనుకాడటం లేదు.



**ముందుకు అడుగేద్దాం:** అన్యాయంగా ఉద్యోగం నుండి తొలగించబడిన లేదా శ్రమ దోపిడీకి గురైన గురువులకు రాజ్యపాలన అండగా నిలుస్తుందని, వారి సమస్యలను ప్రజాదృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్తుందని విజయ్ కుమార్ నారమళ్ల భరోసా ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి గురువులందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ పరిస్థితిపై మీ అభిప్రాయం ఏమిటి? గురువుల హక్కుల పరిరక్షణకు, విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎలాంటి చర్యలు అవసరమని మీరు భావిస్తారు?

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది...

**● ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు ఇచ్చాము ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తున్నాం ● సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**





**కరీంనగర్,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** బైపాస్ రోడ్డులోని స్పోర్ట్స్ స్కూల్ వద్ద దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు దాదాపు అయిదు ఎకరాలలో ఇండ్ల స్థలాలు మంజూరు చేశామని మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్‌లోనే నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. పదిలక్షలు సుడా నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని మల్కాపూర్ శివారులో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని కూడా అభివృద్ధి చేస్తామని అక్కడ సమస్యలేమైనా ఉంటే సంభందిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు.

## ఐకాన్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆత్మీయ పలకరింపు

**- పిసిడబ్ల్యూ న్యూస్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్‌కు ఆత్మీయ భరోసా**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీం నగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన ఐకాన్ యూత్ అసోసియేషన్ సంఘం సభ్యులు తమ తోటి సభ్యుడైన అంబాల నరేష్, పి సి డబ్ల్యూ న్యూస్ సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అంబాల కిరణ్ కుమార్ మాతృమూర్తి ఇటీవల పరమపదించారు. వారి ఇంటికి వెళ్ళి,యాభై కిలోల బియ్యం సంఘం సభ్యులు అందరు కలిసి ఏర్పాటు చేశారు.యూత్ సంఘం ప్రెసిడెంట్ అంబాల విక్రమ్, వైస్ ప్రెసిడెంట్ గంగారపు రాజ్ కుమార్, జన్నే కిరణ్, అంబాల రామ్మూర్తి, కోడపాక రాజు, అంబాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాల్లో మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు

**చిట్యాల, జూన్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలో వివిధ గ్రామాలలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఏ డు నూతల నిశీధర్ రెడ్డి నవాబ్ పేట గ్రామానికి చెందిన మహమ్మద్ హకీం గత మూడు రోజుల క్రితం ఆక్సిడెంట్ లో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం నవాబ్ పేట గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు బిల్ల సత్యనారాయణ రెడ్డి కి ఆక్సిడెంట్ జరగగా వారిని పరామర్శించడం జరిగింది అదేవిధంగా కైలా పూర్ గ్రామానికి చెందిన సకినాల కుమారస్వామి ఆక్సిడెంట్ లో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది అదేవిధంగా చిట్యాల మండల కేంద్రానికి చెందిన అల్లం ఐలయ్య గత పది రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు మరియు గ్రామానికి చెందిన బిజెపి బూత్ అధ్యక్షుడు పందుల రాకేష్ నానమ్మ పందుల రామక్క వారం రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారుఆయన వెంట వరంగల్ పార్లమెంట్ లింగంపల్లి ప్రసాద్ రావు బిజెపి చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు మండల రాఘవరెడ్డి సుద్దాల వెంకటరాజ వీరు అనుప మహేష్ గో పగాని రాజు లక్ష్మణ్ శ్రీ పెల్లి సతీష్ చింతల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



## పటాన్చెరువులోని ఎమ్‌జి రోడ్డులో నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**● పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎంజీ రోడ్డులో జిహెచ్ఎంసి నిధులు 1కోటి 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం పటాన్ చెరువు శాసనసభ్యులు గుడి మహిపాల్ రెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్ జి రోడ్డు అనగా జాతీయ రహదారి పక్కన గల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మున్నూరు కాపు సంఘ భవనం వరకు 1కిలోమీటర్ పొడవు 30 అడుగుల విస్తీర్ణంతో జి హెచ్ ఎమ్ సి నిధులు 1కోటీ 40లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.పటాన్ చెరువు పట్టణానికి ఈ రోడ్డు ప్రధాన రహదారి అని, రోడంత గుంతల మయంగా మారడంతో ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ నూతన సిసి రోడ్డు నిర్మాణం పూర్తయితే పట్టణ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ పటాన్చెరు పట్టణ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, పలువురు నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 63వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**● బాణసంచా చెప్పుల మధ్య ఘనంగా స్వాగతం పలికిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి**





**హనుమకొండ, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ కాజీపేట లోని 63వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి తో కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కాజీపేట చౌరస్తాలో టెండర్ లైటింగ్ సిస్టమును 62, 63వ డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలి తో కలిసి స్విచ్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ విజయ శ్రీ రజాలి మాట్లాడుతూ.. గత 12 ఏళ్ల లో ఏ ప్రభుత్వం చెయ్యలేని విధంగా అర్హుడైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తూ.. దేశంలోనే అగ్రభాగాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని వారన్నారు. సంక్షేమ ఫలాలు పొందిన ప్రతి లబ్ధిదారుడు ఆనందభాష్పాలు వ్యక్తం చేస్తున్నారని, అంతకన్నా మాకు కావాల్సింది ఏముందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, కాజీపేట డివిజన్ నాయకులు, రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్‌లో ఘనంగా పీవీ నరసింహారావు 104వ జయంతి వేడుకలు



**హుజూరాబాద్, జూన్ 28 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** భారతరత్న, భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104వ జయంతి వేడుకలు శనివారం హుజూరాబాద్‌లో అట్టహాసంగా జరిగాయి. పీవీ సేవా సమితి, అలయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పీవీ సేవా సమితి అధ్యక్షుడు తూము వెంకట రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రాజేంద్ర ప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు, డాక్టర్ రామలింగ రెడ్డి తదితరులు పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దేశ ప్రధానిగా పీవీ నరసింహారావు దేశానికి అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. ప్రపంచం గర్వించదగ్గ మేధావి మన ప్రాంతానికి చెందినవారు కావడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారతరత్నతో ఆయనను గౌరవించిందని గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు పీవీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను కూడా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి. మనోజ్, డాక్టర్ తోగరు విద్యాసాగర్, డాక్టర్ ప్రదీప్ రావు, ఏఎస్ఐ బండ సంపత్ రెడ్డి, పీడీ రాజి రెడ్డి, న్యాయవాది శ్రీనివాస్, పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, కాసర్ల శ్రీహరి, మురికి గౌరీశంకర్, వేల్పుల ప్రభాకర్, ఉమ్మడి రాజమొగిలి, కలకోటి కిషన్ రావు, రావుల తిరుపతి రెడ్డి, సాగి శివ ప్రసాద్ రావు, నమశివాయ, పంజాల సుధాకర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్,మతోన్మాద శక్తుల అభివృద్దే బీజేపీ ధ్యేయం

**● ప్రజా సంక్షేమం మరిచి ప్రజల మధ్య విద్వేషాలు పెంచడం సరికాదు**

**● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ● సంగారెడ్డిలో ప్రారంభమైన సిపిఎం సంగారెడ్డి, మెదక్ జిల్లాల నాయకత్వ స్థాయి శిక్షణ తరగతులు**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):**కార్పొరేట్, మతోన్మాద శక్తుల అభివృద్దే బీజేపీ ధ్యేయమని, సంక్షేమం మరిచి ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచడం సరికాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. శనివారం నుండి 30 వరకు జరగున్న సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్లో సీపీఎం సంగారెడ్డి, మెదక్ జిల్లా నాయకత్వ స్థాయి శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా జెండవిష్కారణ చేసి చుక్క రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక వర్గాలకు వ్యతరేకంగా చట్టాలను రూపొందిస్తూ, కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాలు చేకురేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహిరిస్తున్నదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళిత, గిరిజనుల మీద దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజ్యాంగపరంగా దక్కాల్సిన రిజర్వేషన్లను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. సంక్షేమాన్ని విస్మరిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం అసన్నమైందని తెలిపారు. దేశాన్ని సర్వ నాశనం చేసి దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పగించేందుకు బీజేపీ పాలన చేస్తుందన్నారు. ప్రజలను ఐక్యం చేసి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొడతామని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేసి మరింత బలపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, రాజయ్య, మాణిక్, సాయిలు, రాంచందర్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, రేవంత్, నాగేశ్వర్ రావు, మహిపాల్, యాదగిరి, విద్యాసాగర్, కృష్ణ, నాయకులు అశోక్, నాగభూషణం, పాండురంగ రెడ్డి, బాగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి

**• ఎంఈఓలు ఖచ్చితంగా పాఠశాలలను సందర్శించాలి • ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి • మండలాల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లోని మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి • జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లను పెంచాలి • వయోజన విద్యపై ఫోకస్ పెట్టి అక్షరాస్యతను పెంచాలి:జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**మహబూబాబాద్, జూన్.28(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని ఎన్.ఐ.సి వి.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి, విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మండలాల వారిగా ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాటశాలల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను, నివేదికలను పరిశీలిస్తూ ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి విద్యార్థి యొక్క చదువుపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రత్యేకమైన బోధనా పద్ధతులను అవలంబించి విద్యార్థులకు చదువు నేర్పించాలని అన్నారు. ఎందులోనైతే విద్యార్థులు వెనుకబడి ఉంటారో అట్టి అంశాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో చదువు చెప్పాలని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రతి రోజు వారి వారి సబ్జెక్టులకు సంబంధించిన హోంవర్క్ చేస్తున్నారా లేదా అనే విషయాన్ని ఉపాధ్యాయులు గమనించి తగిన సూచనలు చేయాలన్నారు. మండలాలలో ప్రతి ఎంఈఓ ప్రతిరోజు కనీసం ఒక పాఠశాలను సందర్శించవలెనని, సందర్శనలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు మరియు చదవడం మరియు రాయడం తప్పనిసరిగా పరీక్షించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు ఇవ్వాలని, టైం టేబుల్ ప్రకారం సిలబస్ ను పూర్తి చేయాలని, పూర్తి చేసిన సిలబస్ లోని పాఠాలపై విద్యార్థుల సామర్థ్యాన్ని ఒకటికి రెండు సార్లు పరీక్షించాలని అన్నారు. వరుసగా గైరహాజరవుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారు పాఠశాలలకు హాజరయ్యేలా తగిన చర్యలు తీసుకొనవలెను. విద్యార్థులందరూ 100 శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకొనవలెనన్నారు. సక్రమంగా హాజరు కాని ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా జిల్లాలో ఎంపిక కాబడిన పాఠశాలల్లో, విద్యార్థులకు అభ్యాస నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లోని మౌలిక వసతుల కల్పన, పరిసరాల శుభ్రత, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనం వేడిగా, పరిశుభ్రంగా ఉండాలని, పరిశుభ్రమైన కిచెన్ షెడ్ లలో వంట చేసి విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలల్లో అమలు చేయాలన్నారు. జిల్లాలో వయోజన విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామీణాభివృద్ధి శాఖ వారి సమన్వయంతో అక్షరాస్యత పెంచాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్లను పెంచాలని అందుకు జిల్లా విద్యాశాఖ సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి. డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మధార్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, డి.సి.జి.ఓ శ్రీరాములు, కె.జి.బి.వి ప్రత్యేక అధికారి విజయ నిర్మల, మండలాల ఎం.ఈ.ఓ లు, విద్యాశాఖ సిబ్బందిలు పాల్గొన్నారు.

# కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం లోపాయి కారి ఒప్పందాలు...

**• బిజెపిని అడ్డుకోవడానికి ఆ మూడు పార్టీలు ఒకటయ్యాయి... • మున్సిపల్ కార్పొరేషన్ ముసాయిదా, హద్దుల మార్పులు చేర్పులు వారికి అనుకూలంగా మార్చుకున్నారు.. • బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...**



**కరీంనగర్,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** జరగబోయే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ , ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని, లోపాయి కారి ఒప్పందాలతో వ్యవహారాలు చేస్తున్నారని , నగర ప్రజానీకమంతా ఈ విషయంలో ఆలోచించాలని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. శనివారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ లో బిజెపి కున్న విశేష ప్రజాదరణ నేడు కాంగ్రెస్, బి ఆర్ ఎస్ , ఎంఐఎంలకు మింగుడు పడడం లేదన్నారు. అందుకే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని డివిజన్ల ముసాయిదా, హద్దులలో మార్పులు చేర్పులు ఆయా పార్టీలకు అనుకూలంగా చేపట్టారని ఆయన ఆరోపించారు. బిజెపిని అడ్డుకోవడానికి ఆ మూడు పార్టీలు అనేక కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నాయని ఆయన ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లకు బిజెపిని ఎదుర్కొనే దమ్ము లేక ఎంఐఎంతో జతకట్టి ,కరీంనగర్ మేయర్ పీఠాన్ని ఎంఐఎం కు కట్టబెట్టాలనే పెద్ద కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రధానంగా గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో 70 నుంచి 80% ఓట్లు బిజెపికి రావడం హిందూ సమాజమంతా ఏకతాటిపై నిలబడాన్ని ప్రత్యక్ష పార్టీలు తట్టుకోలేకపోతున్నా యనన్నారు. ప్రధానంగా కరీంనగర్ మున్సిపల్ ముసాయిదా మార్పుల చేర్పులతో ఎంఐఎం కొన్ని స్థానాలు టిఆర్ఎస్ కాంగ్రెస్ కొన్ని స్థానాలు గెలిచి ఎంఐఎం నాయకుడికి మేయర్ కూర్చుని అప్పగించాలనే పెద్ద కుట్ర కు తెర లేపాయన్నారు. మెజారిటీ ప్రజలున్న హిందువులంతా ఈ విషయంలో సీరియస్గా ఆలోచించాలన్నారు. అధర్మంతో అక్రమాలతో చాట్ మటుగా జట్టు కట్టి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఎలాగైనా కైవసం చేసుకోవాలని ఆ మూడు పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కి నగరంలో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఆ మూడు పార్టీలు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయనన్నారు. నగర హిందూ ప్రజలంతా ఒక్కసారి ఆలోచించాలని, కరీంనగర్ భవిష్యత్తుప్రగతి కచ్చితంగా ప్రజల నిర్ణయంతోనే ఆధారపడి ముడిపడి ఉంటుందని తెలిపారు. ఆ మూడు పార్టీల కుట్రలను గమనించాలని, ధర్మ మార్గంలో నడిచే బిజెపి కి అండగా నిలవాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలే అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం చేయించుకున్న సర్వేలో టిఆర్ఎస్కు, కాంగ్రెస్కు సీట్లు రావడం లేదని, బిజెపికే ఎక్కువ స్థానాలు వస్తాయని వాళ్లకు నివేదిక అందిందన్నారు. అందుకనే రాత్రికి రాత్రి ఎంఐఎం పెద్దలు కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకున్నారనీ, ఎందుకు బి ఆర్ ఎస్ నాయకులు కూడా సంపూర్ణ సహకారాన్ని రాత్రికి రాత్రి అందించారనీ తెలిపారు. ఎంఐఎం కుట్రలకు,బీఆర్ఎస్ కుతంత్రాలకు. కాంగ్రెస్ క్రూర నిర్ణయాలకు ప్రజలు తగిన బుద్ధి , గుణపాఠంచెప్పాలని పేర్కొన్నారు. కరీంనగర్ బల్దియా ఆ మూడు పార్టీల కబంధ హస్తాల్లో చిక్కకుండా రక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# సునీల్ రావు రాజకీయ జీవితమే వెన్నుపోట్లమయం..

**• ఎంఐఎంను విమర్శించినంత మాత్రాన బిజెపి నిన్ను మేయర్ చేయదు • కేవలం ఎంఐఎంను విమర్శించడం కోసం మౌత్ టాకర్గా బిజెపి నిన్ను వాడుకుంటుంది • అభివృద్ధి కోసం పరితపించే ఎంఐఎంకు ఎక్కడి నుంచైనా పోటీచేసి గెలిచే సత్తా ఉంది • గంగుల అవిశ్వాసం పెట్టిస్తాడనే భయంతో ఎంఐఎం ముందు మోకరిల్లిన మాట మరిచావా • ఎంఐఎం పార్టీ చరిత్రను తెలుసుకోకుండా ఏదిపడితే అది మాట్లాడితే ఖబడ్దార్ • ఎంఐఎం నగర సీనియర్ నేత అన్నేమల్ల సురేష్ హెచ్చరిక..**



**కరీంనగర్ టౌన్ జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మేయర్ సునీల్ రావు రాజకీయ జీవితం వెన్నుపోట్ల మయమని, ఎంఐఎం పార్టీని విమర్శించినంత మాత్రాన బిజెపి సునీల్ రావును మేయర్ చేయదని, ఎందుకంటే ఇతడి ఘనచరిత్ర యావత్తు రాజకీయ పార్టీల అగ్రనాయకులకు పూర్తిస్థాయిలో తెలుసని, కేవలం ఎంఐఎంను విమర్శించడానికి మాత్రమే బిజెపి ఆయనను వాడుకుంటుందని ఎంఐఎం నగర సీనియర్ నాయకుడు అన్నేమల్ల సురేష్ ఆరోపించారు, శనివారం ఎంఐఎం పార్టీ జిల్లా కార్యాలయంలో సురేష్ మాట్లాడారు. మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియలో ఎంఐఎం అభ్యంతరాలను తెలిపింది తప్ప ఎక్కడ తమ పార్టీకి అనుకూలంగా డివిజన్లు డిలీమిటేషన్ కాలేదన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు బిజెపి సునీల్ రావుతో కుట్రలు చేయిస్తున్నదని విమర్శించారు. ఎంఐఎం ను విమర్శిస్తే బిజెపి సునీల్ రావును మేయర్ చేయదని ఎందుకంటే ఇతడి చరిత్ర బండి సంజయ్ కి మొత్తం తెలుసన్నారు. దేశంలో ముస్లింలే లేకుంటే బిజెపికి దేశంలో స్థానం లేదన్నారు. నరేంద్ర మోడీ నుంచి మొదలుకొని బండి సంజయ్ వరకు ఇస్లాంను, ముస్లింలను, ఎంఐఎంను విమర్శించడమే పనిగా పెట్టుకుని హిందూ, ముస్లింల మధ్య వైశమ్యాలను పెంచి, ఓట్లను దండుకోవడమే వీరి పనిగా మారిందన్నారు. దమ్ముంటే బిజెపి అభివృద్దే ఎజెండాగా ప్రజల ముందుకు రావాలి తప్ప, కేవలం ఎంఐఎం పార్టీని విమర్శించడమే పనిగా, ప్రశాంతంగా ఉన్న కరీంనగర్లో ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తుందని దుయ్యబట్టారు. కరీంనగర్ ప్రజలు సౌమ్యులని బిజెపి నాయకుల జూటా మాటలను నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. అధికారమే పరమావధిగా చరిత్ర తెలుసుకోకుండా పుస్తకాలు చదవకుండా సునీల్ రావు ఎమ్ఐఎంలో విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్లో ఎమ్మెస్సార్ ను మొదలుకొని బిఆర్ఎస్ లో వినోద్ కుమార్ గంగుల కమలాకర్ లను వెన్నుపోటు పొడిచి, ఇప్పుడు బండి సంజయ్ ను సైతం సునీల్ రావు చీట్ చేస్తున్నారని, ఇతడు బిజెపిలోకి వెళ్లడంతో చాలామంది ఆపార్టీ ఉన్న సీనియర్ నాయకులు నిరాశ నిస్పృహలకు లోనై ఆగ్రహం వెళ్లగక్కిన సంగతి యావన్మందికి తెలుసన్నారు. సునీల్ రావు మేయర్గా పనిచేసిన కాలంలో నాడు మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ అవిశ్వాసం పెట్టిస్తాడని భయంతో ఎంఐఎం ముందు మోకరిల్లిన మాట మర్చిపోకూడదన్నారు. ఎంఐఎం మద్దతు పొంది తీరా ఇప్పుడు విమర్శలు చేయడం అంటే కన్నతల్లి రొమ్ము గుద్దినట్లేనని అభివర్ణించారు. మేయర్ పర్సనల్ ట్యాక్స్ పేరిట కలెక్షన్ బాయ్స్ లను పెట్టుకుని ఏ అపార్ట్మెంట్లలో ఎన్ని ఒత్తుకున్నావో, ఏడాక్టర్ల దగ్గర ఎన్ని వసూళ్లు చేశావో నిరూపించాలా అని ప్రశ్నించారు. నీ రాజకీయ స్వార్థనికి నిత్యం పదవుల కోసం ప్రాకులాడే నువ్వు మొన్న కాంగ్రెస్, నిన్న బీఆర్ఎస్, నేడు బిజెపిలో చేరి ఎంఐఎంను విమర్శిస్తే నీకు పుట్ట గతులు ఉండవన్నారు.

## ఆల్ ఇండియా జూనియర్ చెస్ పోటీల పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్....





**కరీంనగర్,జూన్28(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ వేదికగా జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జూలై 12, 13 తేదీల్లో జరుగనున్న 3వ ఆల్ ఇండియా జూనియర్ చెస్ పోటీలకు సంబంధించిన పోస్టర్ ను శనివారం రోజున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు చిన్నారుల మేదస్సు కు పదను పెట్టే క్రీడ చదరంగం అని అన్నారు. చెస్ క్రీడల్లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. కరీంనగర్ లో జరగనున్న ఆల్ ఇండియా పోటీలను అట్టహాసంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. మూడవ సారి ఆల్ ఇండియా చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ కు జీనియస్ చెస్ అకాడమీ కోచ్, డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ వివరించారు. పోటీలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి కాళీ చరణ్, భరద్వాజ్, సాగర్, తదితరులుపాల్గొన్నారు.

## జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం..





**కరీంనగర్ టౌన్ జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో నేడు కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నగరం లోని ఇందిరా గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా...రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సయ్యద్ ఖాలీద్ మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి పాల్గొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు యువజన కాంగ్రెస్ నాయకులంతా కృషి చేస్తూ..స్థానిక సంస్థ ఎన్నికలు యువజన కాంగ్రెస్ భుజాలపై వేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు విత్ ఐవైసీ యాప్ వాడాలని సూచించారుయువజన కాంగ్రెస్లో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి రానున్న రోజుల్లో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా పలు అంశాలపై యువజన కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మరియు రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్, మరియు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా నియోజకవర్గ మండలాల కమిటీ అధ్యక్షులు నాయకులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన కర్ర సత్యప్రసన్న రెడ్డి

**కరీంనగర్ టౌన్, జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు హైదరాబాద్ గాంధీ భవన్లో స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా తెలంగాణ జిల్లాల మహిళా అధ్యక్షురాలు లతో కలిసి ఘనంగా నివాళులు అర్పించిన కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి అనంతరం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంనకు హాజరు కావడం జరిగింది.



# దిల్ రాజు కాదు... రన్నింగ్ రాజు

## : అనిల్ రావిపూడి ఆసక్తికర వ్యాఖ్యలు



టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, అగ్ర నిర్మాత దిల్ రాజుపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆయనకు దిల్ రాజు అనే పేరు కన్నా 'రన్నింగ్ రాజు' అనే పేరే సరిగ్గా సరిపోతుందని అన్నారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించేందుకు దిల్ రాజు కొత్తగా 'దిల్ రాజు డ్రీమ్స్' అనే కొత్త వేదిక ప్రారంభిస్తున్న నేపథ్యంలో అనిల్ రావిపూడి స్పందించారు.

ఈ మేరకు అనిల్ రావిపూడి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. దిల్ రాజుతో తన ప్రయాణం పదేళ్లుగా కొనసాగుతోందని గుర్తుచేసుకున్నారు. పటాస్ సినిమా తర్వాత ఆయనతో సుప్రీమ్ సినిమా చేశానని వెల్లడించారు. దిల్ రాజు ఎప్పుడూ ఒకే చోట ఆగరు. నిరంతరం ఏదో ఒక కొత్తదనం కోసం పరిగెడుతూనే ఉంటారు. అందుకే ఆయనకు దిల్ రాజు అని కాకుండా 'రన్నింగ్ రాజు' అని పేరు పెడితే బాగుంటుంది" అని అనిల్ రావిపూడి తనదైన శైలిలో చమత్కరించారు. చిత్ర పరిశ్రమలో అన్ని జానర్ల సినిమాలను ప్రయత్నించే దిల్ రాజు, ఇప్పుడు కొత్త వారికి అవకాశం కల్పించేందుకు 'దిల్ రాజు డ్రీమ్స్' అనే వేదికను ముందుకు తీసుకువస్తున్నారని అనిల్ తెలిపారు. "కొత్త వారి ఐడియాలను గుర్తించి, వారిని ప్రోత్సహించాలనేది దిల్ రాజు గారి మంచి ఆలోచన. ఈ ప్రయత్నం గొప్ప విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అనిల్ రావిపూడి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, దిల్ రాజు డ్రీమ్స్ వెబ్ సైట్ ను ఈ సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభిస్తున్నారు. ఈ కార్యక్రమం హైదరాబాదులోని జేఆర్సీ కన్వెన్షన్ లో జరగనుంది. ఈ వెబ్ సైట్ లాంచింగ్ ఈవెంట్ కు ముఖ్య అతిథిగా యంగ్ హీరో విజయ్ దేవరకొండ హాజరవుతున్నారు.

# మృణాల్ రెండు పడవల ప్రయాణం!



రాజమౌళి, కన్నడ రాకింగ్ స్టార్ యష్‌ల తరహాలో టీవీ సీరియల్ నుంచి వెండితెరపై ప్రత్యక్షమైన మరాఠీ బ్యూటీ మృణాల్ ఠాకూర్. 'సీతారామం'తో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించిన మృణాల్ విభిన్నమైన పాత్రలని ఎంచుకుంటూ కథానాయికగా హిందీ, తెలుగు భాషల్లో మంచి గుర్తింపుని సొంతం చేసుకుంది. మాతృభాష మరాఠీలో సినిమాలు తగ్గించి కేవలం హిందీ, తెలుగు భాషలపైనే ప్రత్యేక దృష్టిపెట్టింది. తెలుగులో నటించిన తొలి చిత్రం 'సీతారామం'తో మంచి మార్కులు కొట్టేసిన మృణాల్ ప్రస్తుతం ఆరు క్రేజీ ప్రాజెక్టలలో నటిస్తోంది. అందులో రెండు తెలుగు సినిమాలు, నాలుగు హిందీ మూవీస్. ఇందులో ముందుగా అజయ్‌దేవగన్ నటిస్తూ నిర్మిస్తున్న 'సన్నాఫ్ సర్దార్ 2' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దీన్ని 'సన్నాఫ్ సర్దార్'కు సీక్వెల్‌గా రూపొందించారు. తెలుగు హిట్ ఫిల్మ్ 'మర్యాద రామన్న' ఆధారంగా 'సన్నాఫ్ సర్దార్' రూపొందిన విషయం తెలిసిందే. అయితే తెలుగులో సీక్వెల్ చేయకుండానే కొత్త కథతో అజయ్‌దేవ్‌గన్ 'సన్నాఫ్ సర్దార్'కు సీక్వెల్‌ని చేస్తున్నాడు. ఇందులో అజయ్‌కి జోడీగా మృణాల్ కనిపించనుంది. యాక్షన్ కామెడీగా రూపొందుతున్న ఈ మూవీని జూలై 25న భారీగా రిలీజ్ చేస్తున్నారు. ఇందులో మృణాల్ పంజాబీ అమ్మాయిగా కనిపించనుంది. దీనితో పాటు హిందీలో మరో మూడు సినిమాలు చేస్తోంది. హై జవానీతో ఇష్క్ హెూనా హై, తుమ్ హెూతో, పూజా మేరీ జాన్ వంటి సినిమాల్లో నటిస్తోంది. ఇక తెలుగులో అడివి శేష్ నటిస్తున్న 'డెకాయిట్' చేస్తోంది. శృతిహాసన్ తప్పుకోవడంతో ఆ అవకాశాన్ని మృణాల్ దక్కించుకుంది. ఇక ఈ సినిమాతో పాటు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తున్న పాన్ వరల్డ్ మూవీలోనూ మృణాల్ ఠాకూర్ నటిస్తోంది. దీపికా పదుకునే మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో మృణాల్ ఠాకూర్ కూడా మరో హీరోయిన్‌గా కనిపించనుంది. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ మృణాల్ ఠాకూర్ కెరీర్‌కు ఓ మైలురాయిలా నిలిచే అవకాశం ఉందని, ఈ సినిమాతో స్టార్ హీరోయిన్‌ల జాబితాలో మృణాల్ చేరుతుందని బాలీవుడ్ వర్గాలు అంటున్నాయి. హిందీతో పాటు తెలుగులోనూ క్రేజీ సినిమాల్లో నటిస్తూ రెండు పడవల ప్రయాణాన్ని సాఫీగా సాగిస్తున్న మృణాల్ రానున్న రోజుల్లో భారీ విజయాల్ని దక్కించుకుని స్టార్ హీరోయిన్‌ల జాబితాలో చేరడం ఖాయం.

# బిజీ లైఫ్‌లోనూ బంధం బలంగా.. చైతూ, శోభిత సీక్రెట్ ఇదే!



యువ సామ్రాట్ నాగ చైతన్య, నటి శోభిత ధూళిపాళ వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నా తమ వైవాహిక బంధం బలంగా ఉండేందుకు ఒక కచ్చితమైన నియమాన్ని పాటిస్తున్నామని వెల్లడించారు. గతేడాది వివాహ బంధంతో ఈ జంట ఒక్కటైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తమ వ్యక్తిగత జీవితాన్ని ఎంతో ఆనందంగా గడుపుతున్నామని చైతన్య తెలిపారు. తాజాగా ఓ ప్రముఖ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన పర్సనల్ లైఫ్, వృత్తిపరమైన ఆసక్తుల గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. వివాహం తర్వాత తమ జీవితం ఎంతో సంతోషంగా సాగుతోందని నాగ చైతన్య అన్నారు. కెరీర్ పరంగా ఇద్దరూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నప్పటికీ, తమ అనుబంధాన్ని పటిష్ఠంగా ఉంచుకోవడానికి కొన్ని పద్ధతులు పాటిస్తామని చెప్పారు. "వృత్తిపరమైన పనుల వల్ల మేమిద్దరం కలిసి గడిపే సమయం తక్కువగా ఉంటుంది. అందుకే ఆ బంధాన్ని నిలబెట్టుకోవడం కోసం కొన్ని రూల్స్ పెట్టుకున్నాం. ముఖ్యంగా మేమిద్దరం హైదరాబాద్‌లోనే ఉన్నప్పుడు ఉదయం, రాత్రి భోజనం తప్పనిసరిగా కలిసే చేయాలని నిర్ణయించుకున్నాం" అని చైతన్య వివరించారు. వారాంతాలను పూర్తిగా తమ వ్యక్తిగత సమయానికే కేటాయిస్తామని ఆయన స్పష్టం చేశారు. "ఆదివారాల్లో మాకు నచ్చినట్లు సమయం గడుపుతాం. ఇంట్లోనే మూవీ నైట్ ప్లాన్ చేసుకోవడం, బయట షికారుకు వెళ్లడం, ఇష్టమైన వంటకాలు ఆర్డర్ చేసుకోవడం లేదా కలిసే వండుకోవడం వంటివి చేస్తూ ఆ క్షణాలను ప్రత్యేకంగా మార్చుకుంటాం" అని తెలిపారు. తనకు రేసింగ్ అంటే ఇష్టమని, శోభితకు పుస్తకాలు చదవడం ఇష్టమని చెప్పారు. అయితే, ఇటీవల ఆమెకు రేస్‌ట్రాక్‌పై డ్రైవింగ్ నేర్పించానని, ఆ అనుభూతిని ఆమె ఎంతో ఆస్వాదించిందని చైతన్య సంతోషంగా పంచుకున్నారు. ఇదే ఇంటర్వ్యూలో తన నిజ జీవిత హీరోల గురించి కూడా చైతన్య మాట్లాడారు. తన కుటుంబ సభ్యులు కాకుండా, పారిశ్రామికవేత్త రతన్ టాటా అంటే తనకు ఎంతో గౌరవమని, ఆయన్ను ఒక స్ఫూర్తి ప్రదాతగా చూస్తానని చెప్పారు. "ఎలాన్ మస్క్ జీవిత ప్రయాణం నన్ను ఆశ్చర్యపరుస్తుంది. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ అంటే కూడా నాకు అభిమానం. ఇక మన తెలుగు చిత్ర పరిశ్రమకు వస్తే, దర్శకుడు రాజమౌళి అంటే ఎంతో ఇష్టం" అని నాగ చైతన్య తన అభిప్రాయాలను వెల్లడించారు.

## 'కాంటా లగా' బ్యూటీ

# షఫాలీ మృతిలో మిస్టరీ..

ఒకప్పటి సెన్సేషనల్ సాంగ్ 'కాంటా లగా'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటి షఫాలీ జరివాలా (42) ఆకస్మిక మరణం తీవ్ర కలకలం రేపుతోంది. ఆమె గుండెపోటుతో మరణించారని తొలుత వార్తలు వచ్చినా, ఈ ఘటనపై తాజాగా ముంబయి పోలీసులు స్పందించడంతో కేసు కీలక మలుపు తిరిగింది. షఫాలీ మరణాన్ని అనుమానాస్పద మృతిగా పరిగణిస్తున్నామని, అసలు కారణాలు ఇంకా తెలియరాలేదని ప్రకటించడంతో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అర్ధరాత్రి సుమారు ఒంటి గంట సమయంలో తమకు సమాచారం అందిందని, వెంటనే అంధేరిలోని షఫాలీ నివాసానికి చేరుకున్నామని తెలిపారు. "మేము ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించాం. అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం కూపర్ ఆసుపత్రికి తరలించాం. ఆమె మరణానికి దారితీసిన కచ్చితమైన కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు" అని పోలీసులు వెల్లడించారు. ఈ కేసును అనుమానాస్పద ఘటనగానే నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముంబయి పోలీసు తెలిపారు. ప్రస్తుతం ఫోరెన్సిక్ నిపుణులు షఫాలీ



అపార్ట్‌మెంట్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అదే సమయంలో పోలీసులు ఆమె ఇంట్లో పనిచేసే సిబ్బందిని, వంట మనిషిని ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం రాత్రి షఫాలీ అస్వస్థతకు గురవడంతో ఆమె భర్త పరాగ్ త్యాగీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే, కుటుంబ సభ్యులు ఆమె మరణంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. "రాత్రి 11:15 గంటలకు షఫాలీని ఆసుపత్రికి తీసుకొచ్చారు. కానీ, అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయింది" అని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ఈ ఉదయం షఫాలీ భర్త పరాగ్ త్యాగీ తమ పెంపుడు శునకంతో అపార్ట్‌మెంట్ బయట నడుస్తూ కనిపించడం గమనార్హం. 2002లో విడుదలైన 'కాంటా లగా' రీమిక్స్ వీడియో సాంగ్‌తో షఫాలీ జరివాలా ఒక్క రాత్రిలోనే స్టార్‌గా ఎదిగారు. యువతలో ఆమెకు విపరీతమైన క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత సల్మాన్ ఖాన్ నటించిన 'ముజ్సే షాదీ కరోగి' చిత్రంలో చిన్న పాత్రలో మెరిశారు. పలు టెలివిజన్ రియాలిటీ షోలలో పాల్గొన్న ఆమె, హిందీ బిగ్‌బాస్ సీజన్ 13లోనూ పోటీదారుగా అడుగుపెట్టారు. వ్యక్తిగత జీవితంలో ఆమె మొదట మ్యూజీషియన్ హర్మీత్ సింగ్‌ను వివాహం చేసుకుని, ఆ తర్వాత విడిపోయారు. అనంతరం నటుడు పరాగ్ త్యాగీని పెళ్లి చేసుకున్నారు. షఫాలీ మృతికి అసలు కారణం పోస్ట్‌మార్టం నివేదిక వస్తేనే తేలనుంది. పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

# ఆద్యంతం ఆసక్తికరంగా జూనియర్ టీజర్

ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, రాధా కృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్‌టైనర్ జూనియర్‌తో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మిస్తున్న ఈ చిత్ర టీజర్ శుక్రవారం విడుదలైంది. ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంటూ అందరినీ అలరిస్తోంది. కాలేజీ స్టూడెంట్‌గా కనిపించే హీరో కిరీటి, హీరోయిన్ శ్రీలీల మధ్య కథతో సినిమా నడుస్తుంది. టీజర్‌లో కిరీటి అదరగొట్టాడు. హీరోయిన్ శ్రీలీల కూల్‌గా కనిపించింది. టీజర్ చివరలో బాస్ పాత్రలో జెనీలియా డిసౌజా కనిపించడం మరింత ఆసక్తికరంగా ఉంది. జూనియర్ తెలుగు, కన్నడ, తమిళం, హిందీ, మలయాళ భాషలలో జూలై 18న గ్రాండ్ గా విడుదల కానుంది.




# ఆలయానికి రోబో ఏనుగును విరాళంగా ఇచ్చిన నటి త్రిష



ప్రముఖ సినీ నటి త్రిష తన జంతు ప్రేమను మరోసారి వినూత్నంగా చాటుకున్నారు. చెన్నైలోని ఓ ప్రసిద్ధ ఆలయానికి యాంత్రిక ఏనుగును (రోబోటిక్ ఏనుగు) విరాళంగా అందించారు. జంతు సంక్షేమ సంస్థ 'పీపుల్ ఫర్ క్యాటిల్ ఇన్ ఇండియా (పీఎఫ్‌సీఐ)'తో కలిసి ఆమె ఈ బృహత్కార్యాన్ని చేపట్టారు. చెన్నైలోని శ్రీ అష్టలింగ ఆదిశేష సెల్వవినాయకర్ ఆలయానికి 'గజ' అని పేరు పెట్టిన ఈ రోబోటిక్ ఏనుగును త్రిష కానుకగా ఇచ్చారు. గురువారం మంగళవాయిద్యాల మధ్య, వేద మంత్రోచ్ఛారణల నడుమ పీఎఫ్‌సీఐ సంస్థ నిర్వాహకులు ఈ యాంత్రిక ఏనుగును ఆలయ పూజారులకు శాస్త్రోక్తంగా అప్పగించారు. ఇకపై ఆలయంలో జరిగే పూజలు, ఉత్సవాలు, ఊరేగింపుల వంటి కార్యక్రమాలలో ఈ రోబో ఏనుగును వినియోగించనున్నారు. సాధారణంగా ఆలయ వేడుకల్లో నిజమైన ఏనుగులను ఉపయోగించడం వల్ల అవి శారీరక, మానసిక ఒత్తిడికి గురవుతున్నాయని జంతు ప్రేమికులు ఎప్పటినుంచో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, మూగజీవాలకు ఎలాంటి హాని కలగకుండా సాంప్రదాయాలను కొనసాగించేందుకు ఈ రోబోటిక్ ఏనుగును అందించడం ఒక గొప్ప ముందడుగుగా భావిస్తున్నారు. ఈ ఆలయానికి వేడుకల కోసం యాంత్రిక ఏనుగును బహుమతిగా ఇవ్వడం ఇదే మొదటిసారని భక్తులు తెలిపారు. జంతువుల పట్ల త్రిష చూపిన ఈ కరుణ, ఆమె తీసుకున్న చొరవను పలువురు భక్తులు, నెటిజన్లు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.